క్లుప్తంగా

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసారూరల్: గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చుచుంద్ గ్రామంలో చుచుంద్ నుంచి పాంగ్రి వరకు రూ.3.15కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని శివాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో పోతన్న, నాగేశ్ తదితరులు ఉన్నారు.

5న బహిరంగ వేలం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా జనరల్ ఆసుపత్రి జిల్లా ప్రసూతి ఆస్పత్రిలో ఉన్న పాత ఐరన్, ప్లాస్టిక్, పనికిరాని పరికరాలు బహిరంగ వేలం వేస్తున్నట్లు జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఉదయం 10 గంటలకు వేలం ఉంటుందని పేర్కొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

ముధోల్: క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని ఎంఈవో మైసాజీ అన్నారు. మంగళవారం మండలంలోని ఆష్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్–14 ఖోఖో పోటీలను ప్రారంభించారు. సర్పంచ్ సుకన్య రమేశ్, ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి, ఖోఖో అసోషియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, క్రీడల జిల్లా కార్యదర్శి రమణారావు, కె.భోజన్న, పీఆర్టీయూ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు మల్లరెడ్డి, పత్తిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరుకులు అందజేత

భైంసాటౌన్: పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన గడేకర్ రాజు ఇంట్లో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలడంతో యజమాని గాయపడ్డాడు. పేద కుటుంబానికి చెందిన రాజుకు గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఉత్తం బాలేరావు, శంకర్, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ

లోకేశ్వరం: మండలంలోని బామ్ని(కే) గ్రామంలో రూ. 20లక్షలతో చేపట్టే పంచాయతీ భవన నిర్మాణానికి మంగళవారం జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ భూమిపూజ చేశా రు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ శ్యాంసుందర్, సర్పంచ్ దేవి సునీత, వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, ఎంపీటీసీ జీవన్, భోజన్న, సుదర్శన్ ఉన్నా రు.

యోగా కోర్సు ప్రారంభం

భైంసాటౌన్: భైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 30 రోజుల యోగా సర్టిఫికెట్ కోర్సు మంగళవారం ప్రారంభించారు. అర్థశాస్త్రం, ప్రభుత్వ పాలన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కోర్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్ సూచించారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ముధోల్: మండల కేంద్రంలోని ఐలోళ్ల పోతన్న అనే రైతుకి చెందిన గేదె విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. రోజు మాదిరి చేనులో మేస్తూ పక్కనున్న విద్యుత్ సరఫరా అవుతున్న స్తంభానికి తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.70వేలు ఉంటుందని.. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు వేడుకున్నాడు.

టికెట్ ఇవ్వాలని వినతి

ఖానాపూర్: కాంగ్రెస్ తరఫున ఖానాపూర్ నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న స్థానిక కౌన్సిలర్ కిశోర్‌నాయక్ మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడు, ఛత్తీస్‌ఘడ్ డిప్యూటీ సీఎం టీఎస్ దేవ్‌సింగ్‌ను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను వివరించినట్లు కిశోర్ తె లి పారు. స్థానికుడినైన తనకు ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరా రు.

క్షీరాభిషేకం

లక్ష్మణచాంద: మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డును మంజూరు చేయడంతో మంగళవారం మండలంలోని పార్‌పెల్లి, రాచాపూర్, తిర్పెల్లి తదితర గ్రామాలలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు పోశెట్టి, హరీశ్, పోశెట్టి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో ప్రతిభ

భైంసాటౌన్: గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో భైంసాకు చెందిన శ్రీ మేధా హైస్కూల్ విద్యార్థులు సూర్యవంశి అంజలి, కదం రిషికేశ్ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు పాఠశాల డైరెక్టర్ సిందే ప్రేమానంద్ పాటిల్, ప్రిన్సిపాల్ సిందే సాయినాథ్ పాటిల్, కరస్పాండెంట్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

అమాత్యా.. గోస తీర్చరూ

- రెండేళ్లకుపైగా సా...గుతున్న ఖానాపూర్ రోడ్డు విస్తరణ పనులు
- ఏటా వర్షాకాలంలో నరకం అనుభవిస్తున్న పట్టణవాసులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- నేడు జిల్లాకు మంత్రి కేటీఆర్ రాక
- సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్న వాహనదారులు



రోడ్డుపై నాట్లు వేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు(ఫైల్)



పట్టణంలో గతుకులమయంగా ప్రధాన రోడ్డు

ఖానాపూర్: ఖానాపూర్ మున్సిపాలిటీగా ఏర్పడి నాలుగేళ్లు దాటింది. పల్లె పట్టణంగా మారినా.. పనులు మాత్రం అప్‌గ్రేడ్ కావడం లేదు. నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత చేపట్టిన పనులు రోడ్డు విస్తరణ పనులు ఇప్పటికీ కొనసా....గుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లోనూ పట్టణ పొ లిమేర దాటాలంటే వాహనదారులకు నరకయాతన తప్పడం లేదు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకుండానే సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ నిర్మించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. వాహనదారులను సెంట్రల్ లైటింగ్ దిమ్మెలు, డివైడర్‌ను ఢీకొన్నాయి. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడగా, అనేక మంది గాయపడ్డారు. అయినా రోడ్డు విస్తరణను మాత్రం ఇటు పాలకులు, అటు అధికారులు పట్టించుకోవడం లేదు.

వాన కురిస్తే నరకమే..

ఓవైపు రోడ్డు వైడింగ్ పనులు మధ్యలో నిలిచిపోవడం, మరోవైపు రోడ్డు రెండువైపులా ఇరుకుగా మారడంతో గుంతలమయంగా ఉన్న రోడ్డుపై నుంచి రెండేళ్లుగా వర్షాకాలంలో ప్రజలు రాకపోకలు సాగించేందుకు తిప్పలు పడుతున్నారు. గర్భిణులు, వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. చిన్నపాటి వర్షం కురిస్తే కాలినడక కూడా సాధ్యం కాని పరిస్థితి. సమస్యను పలుమార్లు ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. విపక్షాల రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపారు. అయినా పాలకుల్లో స్పందన లేదు. వర్షాకాలంలో రోడ్డుపై మోకాలు లోతు నీరు నిలుస్తోంది. దీంతో సైకిళ్లపై వెళ్లే విద్యార్థులు పలుమార్లు కింద పడిన ఘటనలున్నాయి.

నాణ్యతలోపంతో పనులు...

కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈమేరకు అధికార పార్టీ నేతలే ఆరోపణలు చేస్తున్నా చర్యలు మాత్రం తీసుకో వడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, స్థానిక అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వెరసి రోడ్డు పనులు ముందుకుసాగకపోవడంతో తాము ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేటీఆర్‌పైనే ఆశలు..

రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఖానాపూర్‌కు పట్టిన 'దారి'ద్ర్యం పోతుందని పట్టణ వాసులు ఆశిస్తున్నారు. దీనిపై మంత్రి స్పందించి బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరుతున్నారు. త్వరగా రోడ్డు నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని అడుగుతున్నారు. తమ సమస్యను జిల్లా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తారని ఆశిస్తున్నారు.

పనులు జరుగుతున్నాయి..



వర్షాల కారణంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించాం. పది రోజుల క్రితం పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పనుల్లో వేగం పెరిగింది. త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. ప్రజల కష్టాలు తీరుస్తాం.

– మనోహర్, కమిషనర్, ఖానాపూర్

వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

- డీఎంహెచ్‌వో ధనరాజ్



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో ధనరాజ్

నిర్మల్‌చైన్‌గేట్: క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే మరణాలను నివారించవచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ ధనరాజ్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బందికి జాతీయ అసంక్రమిక వ్యాధుల నియంత్రణ, నివారణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం, రక్తపోటు, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్, ఓరల్ క్యాన్సర్ల బారిన పడి అధిక మంది మరణిస్తున్నారని.. వాటిని అరికట్టేందుకు సిబ్బంది అంకితభావంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ తేజ్ కిరణ్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారులు శ్రీనివాస్, డాక్టర్ నయనారెడ్డి, విమల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్.. ఎందుకు వస్తున్నావ్..?

- ఇన్నాళ్లు ఎందుకు పట్టించుకోలేదు..
- ప్రజలకు సమాధానాలు చెప్పాలి..
- డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు



కేసీఆర్ కుటుంబం సోనియాగాంధీని కలిసిన ఫొటో చూపుతున్న శ్రీహరిరావు

నిర్మల్: నిర్మల్ మున్సిపాలిటీ కొత్త మాస్టర్ ప్లాన్ అమలులో అభ్యంతరాలు వచ్చినా, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అనుచరులు లబ్ధి పొందేలా, రైతులకు అన్యాయం చేసేలా దొంగ జీవో జారీ చేశారని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ఆరోపించారు. నిర్మల్ వస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సదరు జీవోపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మంగళవారం మాట్లాడారు. జిల్లాకు వస్తున్న కేటీఆర్‌కు పలు ప్రశ్నలను సంధించారు. నిర్మల్ మున్సిపాలిటీలో 42 పోస్టులను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అమ్ముకున్నారని, ఒక్కో పోస్టుకు రూ.లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. ఇది రాష్ట్రస్థాయిలో సంచలనమైనా సదరు మంత్రి, చైర్మన్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. నిర్మల్ బస్టాండ్ వద్ద గల ధర్మసాగర్ చెరువును కేటీఆర్ పరిశీలించాలన్నారు. కట్ట ఉండగా మళ్లీ చెరువు మధ్యలో మరో కట్టను వేసి చెరువు స్థలాన్ని మంత్రి అనుచరులు కబ్జా చేశారన్నారని తెలిపారు. సోనియా, రాహుల్ గాంధీలను మంత్రి కేటీఆర్ అసభ్య పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసమన్నారు. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పని కేటీఆర్‌కు నిర్మల్‌లో పర్యటించే హక్కు లేదని విమర్శించారు. సమావేశంలో జెడ్పీటీసీలు రాజేశ్వర్‌రెడ్డి, సోనియా, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ అహ్మద్‌ఖాన్, నాయకులు ఉన్నారు.

సారంగపూర్: ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని శ్రీహరిరావు అన్నారు. మండలంలోని ఇప్పచెలిమ, పెండల్‌దరి, రాంగసింగ్‌తండా, లింగాపూర్, కుప్టి గ్రామాల్లో ఆయన 'వస్తున్నా మీకోసం పాదయాత్ర' నిర్వహించారు.ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు సుదర్శన్, మామడ జెడ్పీటీసీ సో నియా, మారుతి, నర్సయ్య, జైసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వర్, ముత్యంరెడ్డి తదితరులు ఉన్నారు.

రైతుల హామీలు నెరవేర్చాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పతనం తప్పదని రైతు, కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి ప్లకార్డులు పట్టుకొని నిరసన చేపట్టారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నందిరామయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతనకుమార్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రామ,లక్ష్మణ్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీపై పట్టు పెంచుకోవాలి



సినీహీరోలతో ట్యాబ్‌లు పొందిన జిల్లా విద్యార్థులు

నిర్మల్‌రూరల్: ఆధునిక కాలంలో విద్యార్థులు తప్పనిసరిగా టెక్నాలజీపై పట్టు పెంచుకోవాలని సింగర్ స్మిత అన్నారు. పాప్ సింగర్ స్మిత స్థాపించిన అలై ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల్లో 9, 10వ తరగతులు చదువుతున్న 40 మంది ప్రతిభ కల్గిన విద్యార్థులను ఎంపిక చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో సినీహీరోలు నాని, అడవి శేషు ట్యాబ్‌లను వారికి పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్మిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు రాజేశ్వర్, శ్రీదేవి, ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు మోహన్‌రావు, శ్రీలత, సునీత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేని జీవన భృతి అందించాలి

- కేటీఆర్ పర్యటన నేపథ్యంలో బీడీ కార్మికుల వేడుకోలు



మాట్లాడుతున్న బీడీ కార్మికులు

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్రంలో ఎక్కువ మందికి ఉపాధినిచ్చే బీడీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులందరికీ ఆంక్షలు లేకుండా రూ.2,016 జీవన భృతి ఇవ్వాలని జిల్లా పర్యటనకు వస్తున్న కేటీఆర్‌ను బీడీ కార్మికులు వేడుకున్నారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాజన్న మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 60 వేల మందికిపైగా జీవనభృతి పొందుతున్నారని తెలిపారు. 2014 నుంచి కొత్త దరఖాస్తులు తీసుకోలేదని.. మరో 40 వేల మందికి జీవనభృతి ఇవ్వాలని కోరారు.

సభకు తరలిన బీజేపీ నేతలు



సోన్ : సభకు బయలుదేరిన బొప్పారం గ్రామస్తులు



లోకేశ్వరం: సభకు వెళ్తున్న నాయకులు



నర్సాపూర్(జి): బస్సు వద్ద బీజేపీ నాయకులు

నర్సాపూర్(జి)/తానూరు/ముధోల్/కుంటాల/ నిర్మల్‌చైన్‌గేట్/ఖానాపూర్/సోన్/సారంగపూర్/ లోకేశ్వరం: ఇందూర్‌లోని గిరిరాజ్ కాలేజీ గ్రౌండ్‌లో ప్రధాని మోదీ మంగళవారం నిర్వహించిన జనగర్జన సభకు మండలంలోని బీజేపీ నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. సభలో ఆ ది లాబాద్ ఎంపీ సోయం బాపురావుతోపాటు జి ల్లా నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, ములకల మల్లారెడ్డి, మెడిసిమ్మ రాజు పాల్గొన్నారు. నర్సాపూర్(జి) నుంచి బీజేపీ మండలాధ్యక్షుడు అర్జున్ ఠాకూర్ ఆధ్వర్యంలో.. తానూరు నుంచి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కుంటాల నుంచి ఎంపీపీ గజ్జారాం యాదవ్, బీజేపీ మండల కన్వీనర్ నర్సయ్య, వైస్ ఎంపీపీ మౌనిక, ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. సోన్ మండలం నుంచి మాజీ ఎంపీపీ సరికెల గంగన్న, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ ఆధ్వర్యంలో సారంగపూర్ నుంచి విలాస్, సామల వీరయ్య ఆధ్వర్యంలో లోకేశ్వరం నుంచి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, మండలాధ్యక్షుడు గంగాధర్, శ్రీధర్‌రెడ్డి, సాయినాథ్, సంతోష్, గణేశ్ పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు.

కొనసాగుతున్న ఆశవర్కర్ల నిరసన



ఖానాపూర్‌లో మానవహారంగా ఏర్పడిన ఆశవర్కర్లు

ఖానాపూర్: నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ఆశవర్కర్లు ఖానాపూర్‌లో ప్రధాన రహదారిపై ర్యాలీ తీసి ఎన్టీఆర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రేఖానాయక్ ఇంటిని ముట్టడించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు పి. గంగామణి మాట్లాడారు. ఎమ్మెల్యే లేకపోవడంతో ఎమ్మెల్యే కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. రజిత, కమల, వినోద, మమత, జ్యోతి, గంగరాజు, అనసూర్య, మంజుల, శోభ, నర్సయ్య, నారాయణ తదితరులున్నారు.

మంత్రికి వినతి..

నిర్మల్‌చైన్‌గేట్: ఆశవర్కర్లకు జాబ్‌చార్ట్ విడుదల చేసి రూ.18 వేలు అందించాలని ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్. చంద్రకళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా మంగళవారం సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా జిల్లా కేంద్రంలోని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఇంటికి వెళ్లి ధర్నా చేశారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని తమకు అవార్డును కూడా ప్రకటించిందని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తమ సేవలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలో సంఘం జిల్లా కోశాధికారి రామలక్ష్మి, సుజాత, దిలావర్‌పూర్, సారంగపూర్, లక్ష్మణచాంద, నిర్మల్‌రూరల్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు పద్మ, శ్యామల, విజయ, భాగ్య పాల్గొన్నారు.

ముధోల్: సమస్యలను పరిష్కరించాలని కో రుతూ ఆశవర్కర్లు ముధోల్‌లో సమ్మె చేశారు. అనంతరం ఎంపీడీవో సురేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఎంపీపీ అయేషాఅఫ్రోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశవర్కర్లు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. నందకుమారి, విజయ, రాణి, గోదావరి, కల్యాణి, స్వప్న, సాయన్న, అనురాధ, శారద, మమత పాల్గొన్నారు.

నేడు కబడ్డీ పోటీలు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అండర్–14 బాలబాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు హెచ్ఎం రాజు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు చొ ప్పున బాలురు, బాలికలు పాల్గొంటారని పేర్కొన్నారు. వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ నివాస్‌ను 94417 20992లో సంప్రదించాలని సూ చించారు.

విద్యుత్ సరఫరా బంద్

ముధోల్: మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు నిర్మల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

నిర్మల్‌రూరల్: పట్టణంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా బుధవారం ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పట్టణ సీఐ పురుషోత్తం ఓ ప్రకటనలో తెలిపారు. భైంసా నుంచి వచ్చే వాహనదారులు తలువేదా గ్రామం నుంచి గాజులపేట మీదుగా నిర్మల్‌కు చేరుకోవాలి. మిగతా రూట్‌ల నుంచి వచ్చే వాహనాలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు బస్టాండ్ నుంచి మంచిర్యాల్ ఎక్స్‌రోడ్ వరకు రహదారిపై నుంచి కాకుండా ఇతర మార్గాల గుండా వెళ్లాలి. ముధోల్, భైంసా రూట్ నుండి వచ్చే కార్యకర్తలకు ఎన్టీఆర్ మార్గ్ నుంచి వెళ్లే ప్రియదర్శిని నగర్‌లో పార్కింగ్ సౌకర్యం కల్పించారు. సోన్, ఖానాపూర్ రూట్ నుంచి వచ్చే కార్యకర్తలకు రూరల్ పోలీస్‌స్టేషన్ వెనకాల పార్కింగ్ సౌకర్యం ఉంటుంది. సారంగపూర్, బోథ్ నుంచి వచ్చే కార్యకర్తలకు కరెంట్ ఆఫీస్, వెంకటేష్ థియేటర్, మినీ ట్యాంక్ బండ్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మంజులాపూర్, గాజులపేట్, బర్కత్‌పుర, రామ్‌నగర్ వచ్చే వాహనదారులకు ఎన్టీఆర్ మినీ స్టేడియం వెనకాల ఉన్న భాష్యం స్కూల్లో.. గాజులపేట్, బ్రహ్మపురి, బుధవార్‌పేట్ నుంచి వచ్చే వాహనదారులకు కరెంట్ ఆఫీస్‌లో పార్కింగ్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. వాహనదారులు గుర్తించి సహకరించాలని సీఐ కోరారు.

సంక్షిప్త వార్తలు

విజయవంతం చేయాలి

లక్ష్మణచాంద: సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో ఆయిల్‌పాం ఫ్యాక్టరీతోపాటు జిల్లా కేంద్రంలోని వివిధ అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభకు మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

రోడ్డు పనులు ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని ఆరు, 12వ వార్డుల్లో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో అమానుల్లాఖాన్, షబ్బీర్‌పాషా, తొంటి శ్రీనివాస్, జియా, తిరుమల్, అజర్ తదితరులున్నారు.

కేబుల్ వైర్లతో విద్యుత్ సరఫరాలో అంతరాయం

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో కేబుల్ వైర్లతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఉంటుందని సర్పంచ్ ముత్యం పేర్కొన్నారు. విద్యుత్ తీగల్లోనే కేబుల్ వైర్లు ఉండటంతో తరచుగా కాలిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

ఖానాపూర్: మండలంలోని గ్రామపంచాయతీలకు మంజూరైన క్రీడా సామగ్రి(స్పోర్ట్స్ కిట్లు)ని మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోహిద్, ఎంపీడీవో మల్లేశ్, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకాగౌడ్, శ్రీ నివాస్, శంకర్, గంగారాం, రాజన్న, నారాయణ, నర్సయ్య తదితరులు ఉన్నారు.

డిగ్రీ అధ్యాపకుడికి డాక్టరేట్

నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న బాత్నాసె ఉమేశ్ డాక్టరేట్ సాధించారు. ఉత్తరప్రదేశ్‌లోని గ్లోకల్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా బన్సల్ పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆఫ్ ఇంపాక్ట్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్‌మెంట్ ఇన్ ఇంప్రూవింగ్ టోటల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్' అంశంపై ఉమేశ్ చేసిన పరిశోధనకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు విశ్వ విద్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు. ఉమేశ్ డాక్టరేట్ సాధించడంపై కళాశాల ప్రిన్సిపాల్ జే.భీమారావు, తోటి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలి

నిర్మల్‌రూరల్: షెడ్యూల్‌లో ప్రకటించినట్లు ఉపాధ్యాయ ఎస్జీటీ, తత్సమాన కేడర్‌లో పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జుట్టు గజేందర్, నాంపల్లి నాగభూషణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో మంగళవారం సాయంత్రం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించి ఎస్జీటీలను విస్మరించడం తగదన్నారు. సమస్యలపై ఉపాధ్యాయ లోకం రోడ్లపై పోరాటం చేస్తుంటే సంఘాలతో చర్చలు జరపకపోవడం సరికాదన్నారు.

పునఃపరిశీలన చేయాలి

తానూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు మధ్యంతర భృతి(ఐఆర్)ను ఐదు శాతంగా ప్రకటించడంపై పునఃపరిశీలించాలని టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణరావ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్‌సీ కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నామని.. దీనిపై మరోసారి ఆలోచించాలని కోరారు.